విడి పత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 10324 జనవరి 16 వ తేది 1936 గురువారము అర్ధ సం॥ చందా రూ ౩

తూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౦ | శా. శ. ౧౮౫౭ | శ్రీ యువ సం॥ పౌష్య బ॥ గురువారము. ౧౩ ఇస్ఫందియారు ౧౩౪౫ ఫ. | సంచిక ౬౯

నిఖిల భారతానువంశిక ఆయుర్వేద మహాసభ

తృతీయ వార్షిక సమావేశము

పైసభ ఈ జనవరి ౯ వ తేదినాడు ఉదయము ౭౹ గం॥ లకు మచిలీపట్టణములో శ్రీరామహైస్కూలు భవనములో ప్రారంభమయ్యెను. శ్రీమాన్ దివి సీతారామాచార్యులు గారు ప్రారంభోత్సవము జరిపిరి ౮౹ గంటలకు పతాకోత్సవమున్ను, సభాధ్యక్షులగు డాక్టర్. యం. ఆర్. సామి (బెంగుళూరు) గారి ఊరేగింపును జరిగెను. ౯౹ గం॥లకు ప్రొఫెసర్ డి.రంగాచార్యులుగారి అధ్యక్షతక్రింద పతాకప్రతిష్ఠ జరిగెను. మధ్యాహ్నము ౩౹ గంటలనుండి మహాసభా కార్యక్రమము డాక్టర్ యం ఆర్ సామిగారి అధ్యక్షతన ప్రారంభమయ్యెను. ధన్వంతరి ప్రార్థనతర్వాత సరిపాటి హనుమంతరావుగారు స్వాగతోపన్యాసము చదివిరి. పిమ్మట అధ్యక్షులవారు తమ ఉపన్యాసము చదివిరి. సుమారు ౨౦౦ మంది ప్రతినిధులు వివిధప్రాంతాలనుండి హాజరైరి.

అధ్యక్షోపన్యాస ముఖ్యవిషయములు

అధ్యక్షులవారు మొదట ౧౯౩౨-వ సంవత్సరమున కర్నూలులో భోలానాధుగారు మధురజిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులసమావేశములో ఆయుర్వేదమును నీచముగాజూచుచు చెప్పినమాటలను ఖండించిరి భోలానాధుగారు పాశ్చాత్య వైద్యముతోకూడ దేశీయ వైద్యములను ప్రోత్సహించుట మరలొకరులు మున్నగు వశీనయుద్ధపరికరములతో యుద్ధము చేయువారిప్రక్కన కత్తులబాకులతో యుద్ధము చేయువారిని నియమించుటవంటిదని తలచిరి. యం. ఆర్. సామిగారు ప్రాణరక్షకమగు వైద్యమునుగూర్చి చెప్పునపుడు ప్రాణములదీయు యుద్ధపరికరములతో పోలిక భోలానాధుగారికి దేశీయ వైద్యమునెడగల ద్వేషమునకు గుర్తేమో సూచించుచున్నదనిరి. ఇంగ్లాండులోని బ్రిటిషు మెడికల్ అసోసియేషనుకు కార్యదర్శిగానుండిన డాక్టర్ అండర్సన్ గారు ప్రాసియున్న యీక్రింది అభిప్రాయములో కనబడునంత ఆదరము దేశీయులగు భోలానాధుగారికి లేనందుకు సామిగారు వగచిరి.

"భారతదేశమందు పురాతన ప్రసిద్ధమైనఆయుర్వేద వైద్యవిధానమందు అమూల్యమైన విషయములు అనేకములుండగలవు. అట్టిఅమూల్యవిషయములను శాస్త్రీయముగా పరిశోధన చేసిభారతదేశములోని డాక్టరులుగాని సింహళములోని డాక్టరులుగాని లోకమునకు వెల్లడి చేయకపోవుట చాల సంతాపకరమైన విషయము. భారతదేశములో ఆయుర్వేద వైద్యమునకు సంబంధించిన ప్రత్యేకప్రతినిధి వర్గమే యీ ఆయుర్వేదౌషధ చికిత్సాప్రక్రియలను గురించి శాస్త్రపరిశోధనలను చేయవలసినదనికోరెడిదియు, ఈ విషయమై బ్రిటిష్ మెడికలు అసోసియేషనువారు ఆ కోరికను హర్షించి అందుకుసుముఖులై తోడ్పడగలరు."

కొట్టియాపురు "ఆయుర్వేద వైద్యవిధానమునుగూర్చి శాస్త్రీయ పరిశోధనలను చేయవలసినదిగ బ్రిటీషు మెడికల్ అసోసియేషనువారిని కోరుటను సూచించిరి.

మేజర్ జనరల్ సర్ పాట్రిక్ హెహీర్. ఐ. యం. యస్. గారి సూచనప్రకారము దేశీయ వైద్యపద్ధతులచే కొంతవరకు సంస్కరింపబడిన పద్ధతిలో దేశీయులను తరబీతు చేసి మూలమూల గ్రామాలకుపంపుటకు ప్రభుత్వమువారికి సూచనచెప్పిరి.

* * * *

ఆహ్వాన సంఘాధ్యక్షులవారు మచిలీపట్టణములో ప్రభుత్వామోదముగల ఇండియన్ మెడికల్ కాలేజి నొకదానిని స్థాపించుటకును, ఆయుర్వేద వైద్యాలయము నొకదానినికేంద్రస్థలమున స్థాపించుటకును సూచించిరి.

మరియొక అబిసీనియా విజయము

అబిసీనీయుల సహాయార్థము మరియొక రెడ్ క్రాస్ దళము పంపించుటకు బ్రిటీషువారు సిద్ధమగుచున్నారు. అందుకు ౫౦౦౦ పౌనులు అవసరమని ప్రకటన గావించి, ౩౫౦౦ దొరికినట్లును ౪ జనవరి నాటి రూటరు వార్త తెలుపుచున్నది.

దేశరక్షణకై కొన్నిక్రొత్త నల్లకమీజుల దళములను ఆఫ్రికా దేశములో సైనికులగా పంపుటకు సిద్ధపరుప ఇటలీ ప్రభుత్వమువారు క్రొత్త ఉత్తరువులు చేసినారు.

టెంబియను అబిసీనీయుల వశమగును

మకాలేకు పశ్చిమమునందున్న టెంబియను జిల్లాను ఇటాలీయులు ఆక్రమించి యుండిరి. తిరిగి సంపాదించుకొనుటకు అబిసీనీయులు దాడిచేసిరి. వీరినెదిరింపలేక ఇటలీ సైనికులు పారిపోయిరి. వారు పోతుపోతు త్రోవలోని ఊళ్లను తగులబెట్టిరి.

ఇదిగాక, మకాలి దక్షిణమున అంబ ఆరదము నగరముకడ్డ అబిసీనియా సైనికులు గుమిగూడియుండ ఇటలీ వైమానికులు బాంబులువేసి చెదరగొట్టిరి. టెంబియన్ జిల్లాలో ఘర్షణజరిగినపుడు, ౨౦౦ అబిసీనీయులు మరణించిరి.

అషాగిసరస్సు కడనున్న అబిసీనియా సైనికులపై ఇటలీ వైమానికులు బాంబులు వేసిరి. విమానముల చప్పుడు వినగానే అబిసీనీయులు తమగుడారముల పై రెడుక్రాసుగుర్తులనుంచిరి. వాటిచుట్టు కూర్చుండిరని మార్గలు బెగ్లియోగారు ఇటలీ ప్రభుత్వమువారికినివేదించిన సంగతి రోము రాజవవరి వార్త చెప్పుచున్నది.

ఇదిటుటుండగ, ఇటాలీయులు అంతర్జాతీయ నిబంధనలను మీరి ప్రవర్తిస్తున్నారని యున్న్ స్వీడిష్, ఈజిప్షియన్ రెడ్ క్రాస్ దళములపై బాంబులు వేసినప్పుడు ప్రపంచమంతటను నిరసనచేయుచున్నారు. యుద్ధములో ఊళ్లు కాల్చుట, విషవాయువుల వ్యాపింపచేయుట, మొదలగునవి జరుగుచున్నవని ప్రతిరోజు రిపోర్టు వచ్చుచున్నదనియు, ఇటలీవారిచర్యలివి టులనేయున్నచో నేడుగాక రేపైనను సంధి కుదిరి, శాంతము చేకూరుట అసంభవమనియు, గావున వెంటనే తగుచర్య పుచ్చుకొనుటకై అబిసీనియావారు జాతిసమితిని ౫జనవరి రోజు కోరియున్నారు.

తిరుగుబాటు

ఇటలీ ప్రభుత్వమువారు సైరాలు రాష్ట్రమునుండి అబిసీనియాకు ౫౦౦ సైనికులను పంపుచున్నపుడు, ఓడలో కెక్కు సమయము రాగానే, నిరాకరించి మేము "యుద్ధమునకు పోమని" పెద్దగోలచేసి ముసోలినీ పటములుచించి వేసిరట.

అజ్ఞాతవీరుడు

ఇటలీరాజు, ముసోలినిఇద్దరుకలిసి అజ్ఞాతవీరునిగోరిపద్దకిపోయి, పూవులనెక్కించిరి. సైనికాధికారులకు ప్రత్యేకచిహ్నము లొసంగబడెననియు రోము రాజవవరివార్త తెలుపుచున్నది.

ఉత్తర అబిసీనియాలో వర్షాధిక్యము వలన మార్గములు చెడిపోయినవని వార్తలు వచ్చుచున్నవి ఇంకొకొన్ని దినములిట్లే వర్షపాతము జరిగిన ఉత్తరరంగములో యుద్ధము ఆగిపోవునటులున్నది. ఇవి ఈవర్షములుఅన్నను ఇటాలీయులకే ఎక్కువ నష్టమును కలిగించును.

అబిసీనీయులపై నలుదిక్కుల అగ్ని గురిపించుట

గాబాటు, గణ్యాదాలనంఘముపై ఇటాలీ అబిసీనీయులకు ఘర్షణ జరిగెను. ఇందు ముగ్గురు ఇటాలీయ సైనికాధికారులకు దెబ్బలుతగిలెను. కాని, ఇటాలీయులు తమ మరిఘిరంగుల ద్వారా మూడు వైపులనుండి అగ్ని గురిపించిరి. ఇది అబిసీనీయులు నాల్గవవైపు పరుగెత్త అంతకుముందే చేరియున్న ఇటాలీయదళము వీరికి తుపాకిగుండ్లతో అగ్నిగురిపించు ఆహ్వానమొసగెను; చేయునదిలేక, ఎంతో నష్టమునకు పాల్పడి ఎట్టులైన వారు ఆటు పారిపోయి ప్రాణము రక్షించుకొనిరని అస్మారా ౧౧ జనవరి వార్త తెలుపుచున్నది.

ఇటాలీయపత్రికలు యుద్ధమును తీవ్రముగా జరుపవలయునని ప్రబోధించుచున్నవి. ఇటలీ ఇప్పుడు మొదటికన్న తీవ్రముగా యుద్ధచర్య పుచ్చుకొనునని తెలియుచున్నది. అబిసీనీయులు ఇటాలీయ వైమానికులతలతీయించిన సమాచారము ఆందోళన పుట్టించినది. ట్యూరన్ లోని వార్తాపత్రికయగు "స్టాంపా" ఇట్లువ్రాయుచున్నది.

"ట్రాన్స్వాలు" ఇండియాలలో అంగ్లేయులు నిప్పును, ఇనుమును ఉపయోగించినారు. ఇపుడు యుద్ధములో ఏవస్తువునైన సీవేరాదరు......", కొరెరిడలాసిరా, అనుపత్రిక ఇట్లు వ్రాయుచున్నది:—

"అనాగరికులను మెత్తగానుండరాదు. తీవ్రయుద్ధము నల్పకాలయుద్ధము ప్రకృతిశాస్త్రము (సైన్సు) నాగరికజాతులకు సకలవిధసౌకర్యములనిచ్చు మన్నదనిసంతోషింపవలయును. ఎలాటివనరోనుందు విచారింప పనిలేదు. సాధ్యమైనంత త్వరగా జయముగాంచవలెను. ......"

బాంబులు

దరిహాద్ద ప్రాంతమున దంబేలకు నీరత్రాపుచున్న బ్రిటీషు అధీనములోని సంఘముపైకి ఇటాలీయులు బాంబులువేసిరి. అంత జంతువులు చెల్లాచెదరై పోయెను.

చీటీలు

౨౯ డిసెంబరున భోలాప్రాంతపు ఖాళ్లకడ బాంబులు వేయుటకుముందు ఇటలీవైమానికులు చీటీలపారవైచిరి. అందు ఇట్లువ్రాయబడియుండెను.

"అంతర్జాతీయ నిబంధనలకు వ్యతిరేకముగా మీరుమా వైమానికుల చంపియున్నారు. ప్రతిఫలము ఇపుడు వచ్చుచున్నది. గ్రైజియానుడు" వీనిపై జనరల్ గ్రెజియాని సంతకముండెను.

ఇంతకుముందు ఇటలీ విమాన మొకటి యంత్రము చెడినందున కుదుర్చకొనుటకు క్రిందికి దిగెను. అప్పుడీప్రాంతము వారు తుపాకులతో కొల్చిచంపిరని చంపినందులకే ఈబాంబుల వర్షము అని ౪ జనవరి ఒర్బురూటరువార్త తెలుపుచున్నది.

ఇటాలీయుల జయము

గెనాలిముల్ కడి ఒడ్డునమున్న ప్రాంతమును ఇటాలీయులు వశపరచుకొనిరి. అక్కడిఅబిసీనియనులు తరిమివేయబడిరి. ఈ ఘర్షణలో ౧౫౦ అబిసీనియనులు మృతినందిరి. ఇటలీయోధుడు ఒకొక్కడుమాత్రమే చచ్చెనని రూటరువార్తవలన తెలియుచున్నది.

గమనిక

ఈవారము [illegible] గోలకొండ[illegible] పండుగ వచ్చుటచే [illegible] పేజీలు మాత్రమే వేయు[illegible].

గోలకొండపత్రిక

యువనామ సం౹౹ వైశ్య బ౹౹ ౫

గురువారము

శాసనసభలో ఆంధ్ర సభ్యులు

ప్రస్తుతమునందు [illegible] శాసన సభయందు [illegible] వాయము సంపూర్ణముగా ప్రతిఫలించుటకు [illegible] కాశములేదని ప్రభువుగారే గుర్తించి, దానిని విశాలపరచుటకు తగిన ప్రణాళికను సూచించుటకై అజ్ఞాపించియున్నది. [illegible] విషయమేమి యిప్పుడు మన శాసనసభలో మొత్తము [illegible] ంగురు సభ్యులలో అధికారేతర సభ్యులు [illegible] మాత్రమే. ఈ అరుగురిలోకూడ యిద్దరు ప్రభుత్వముచే నామినేటు చేయబడుదురు. పోగా మిగిలిన [illegible] మాత్రమే ఎన్నికలచే సభ్యులగువారు. ఎన్నికలైనను ప్రజాసామాన్యమునకు సంబంధించక గొప్ప స్థితిలో నుండు కొందరివరకు మాత్రమే అనుభవించబడు చున్నవి. అందుచేత యిద్దరు ప్రతినిధుల నెన్నుకొనుటకు హైకోర్టు [illegible] [illegible].

ఉన్నంత [illegible] వకాశములోనైనను [illegible] ఒక [illegible] నైనను శాసనసభకు [illegible] [illegible] ఆంధ్రమహాసభల [illegible] [illegible] జరిగి [illegible] "ఒక ఆంధ్రుని [illegible] నాకింపుడు [illegible] కాదు. ఇంతకాలమునుండి [illegible] [illegible] [illegible] [illegible] అది [illegible] సభా [illegible] లో [illegible] [illegible] [illegible]. ఆ [illegible] ఆంధ్రోద్యమవి[illegible] [illegible] శింప జేయుచున్నది.

మానవ దేశములో మంచి నీళ్ల విభాగము.

మానవుని ఆరోగ్యమునకు మంచినీళ్లు చాల అవసరము, మన చెరువులలో వేయింటికి [illegible] పాళ్లు మంచినీళ్లు. కంట్రిగిన్లు లోనుండు పదార్థములలో వేయింటికి [illegible] పాళ్లును, [illegible] వేయింటికి [illegible] పాళ్లును, [illegible] వేయింటికి [illegible] పాళ్లును, [illegible] వేయింటికి [illegible] పాళ్లు [illegible], ఒక్కొక్కటి [illegible] ఒక్కొక్క [illegible] ఫలములున్నను, మొత్తముమీద [illegible] వేయింటికి [illegible] పాళ్లును, [illegible] వేయింటికి [illegible] పాళ్లును మంచినీళ్లు [illegible] వేయింటికి [illegible] [illegible] మంచినీళ్లు.

రాకపోకలు

మొన్నటి సెలవులలో ఊళ్లోలేకయుండిన నవాబు మిర్జా యార్జంగు బహాద్దరుగారు [ఉన్నత న్యాయస్థాన మీరుమజ్లిసు] ఇప్పుడుదారు [illegible] నగరము తిరిగివచ్చిరి.

[illegible] పాయియుండి. [illegible] బహద్దర్ [illegible] యెట్నేశ్వరనాథుగారు నగరము తిరిగివచ్చిరి.

మరణములులేవు

ఇటాలీయులు మారణప్రయత్నమును [illegible] ల్యా-యట్ జిల్లానుంచి మకాలెవరకు) [illegible] చేసినారు. బాంబులువేయుచుండినవి. కాని [illegible] ములు ఎక్కువగాకాలేదని డెస్సి [illegible] వార్త తెలుపుచున్నది.

ప్రకటన

హైదరాబాదులోని తోటపనులు, కోళ్ల జాతుల ప్రదర్శనమునకు చౌక రిటర్ను టిక్కెట్లు

1936 జనవరి ఆఖరువారములో హైదరాబాదులో జరుగు తోట పనులు కోళ్లజాతుల ప్రదర్శనమునకు 1936 జనవరి 20వ తేదీ సోమవారము నుండి 1936 ఫిబ్రవరి 4వ తేదీ మంగళవారమువరకు, రెండుతేదీలలోను, ఈ రైల్వేలోని ప్రతి స్టేషనునుండి హైదరాబాదు దక్కను, హైదరాబాదు యం. జి. కిని ఈ క్రిందకనుపరచినరీతిగా మొదటి, రెండవ, మూడవ తరగతి చౌకరిటర్ను టిక్కెట్లు ఇయ్యబడును.

మొదటి, రెండవ తరగతులు	50 మైళ్లకు మించిన దూరమునకు	ఒకప్రయాణమునకగు ఛార్జియు మరియు దానిలో మూడవ వంతు.
మూడవతరగతి, అన్ని బండ్లలోను.	,,	ఒకప్రయాణమునకగు ఛార్జియు మరియు దానిలో మూడవ వంతు.

నోటు:—50 మైళ్లకైనను, అంతకు తక్కువ దూరమునకైనను రానుపోను అగు ఛార్జికంటె 51 మైళ్లకు చౌకఛార్జి తక్కువైనచో, 51 మైళ్లకు తగ్గింపుఛార్జి చెల్లించిన రిటర్ను టిక్కెట్లు ఇయ్యబడును. 51 మైళ్లకు తగ్గింపు ఛార్జీ ఈక్రింది విధముగానుండును.

	రూ. అ. పై.
	8-8-0
మొదటితరగతి	4-4-0
రెండవతరగతి	1-10-0

మూడవతరగతి 12 సంవత్సరములలోపు వయస్సుగల పసిపిల్లలకు తగ్గింపు రేట్లలో సగము ఛార్జి చేయబడును. నువారు తిరుగు ప్రయాణమును 1936 ఫిబ్రవరి 10 వ తేదీ లోపల చేయవలెను. ఈటిక్కెట్లు తీసుకొనవలెను.

తేదీ నడిరేయిలోగా ముగింపు తోటపనులు, కోళ్ల ప్రదర్శనములో ప్రదర్శింపబడు హైదరాబాదులోని చుట్టుపట్ల టారిఫ్ రేట్ల ప్రకారము పూర్తి ఛార్జిలు వస్తువులకు హైదరాబాదు పోని వస్తువులు తిరుగు ప్రయాణములో ఉచిత సరఫరాలు చేయబడును. అమ్ముటకు 1936 జనవరి 15వ తేదీ నుంచి 1936 ఫిబ్రవరి మూడు చేర్చబడును. ఈతగ్గింపులనుగూడ 10వ తేదీవరకు, రెండు తేదీలలందు, అమలులో నుండును.

చీఫు కమర్షియల్ మేనేజరువారి ఆఫీసు,

యన్. యస్. రైల్వే
సికింద్రాబాదు
తే. 10-1-36

చీఫు కమర్షియల్ మేనేజరు (ఆజ్ఞవలన)